నమస్తే తెలంగాణ
వికారాబాద్
వాతావరణం
గరిష్ఠం 30.1°
కనిష్ఠం 10.5°
మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntvikarabad.com పేజీలు : 16


వికారాబాద్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, టీఆర్ఎస్ నాయకులు

పాడి పండుగ...





- రైతులకు సర్కారు వరం...
- సీఎం కేసీఆర్ హామీ మేరకు బర్రెల పంపిణీకి ఏర్పాట్లు
- ఒక్కోయూనిట్ ధర రూ.80వేలు
- రాష్ట్రంలో 2.17లక్షల మందికి సబ్సిడీ ద్వారా అందజేత
- రూ.971కోట్లతో అంచనాలు సిద్ధం చేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు
- మరో నెల రోజుల్లో పథకాన్ని ప్రారంభించేందుకు కసరత్తు
- లీటరుకు రూ.4 ప్రోత్సాహం నార్మాక్స్‌కు కూడా వర్తింపజేస్తామని సీఎం ప్రకటన
- ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 70వేల మందికి లబ్ధి..
- ఏడాదికి రూ.125 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం

2

పాడిపరిశ్రమను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందుకెళ్తున్నది. ఇప్పటికే కులవృత్తులకు పూర్వవైభవం తెచ్చేందుకు గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయగా, రాష్ట్రంలో పాల దిగుమతులు తగ్గించి స్థానికంగానే అవసరాలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం రైతులకు సబ్సిడీపై బర్రెలను అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. నాలుగు నెలల క్రితం ప్రగతిభవన్‌లో నిర్వహించిన సమావేశంలో పాడి రైతులకు అనేక వరాలు ప్రకటించారు. ప్రధానంగా విజయ డెయిరీ పరిధిలో పాలు పోస్తున్న రైతాంగానికి ఇస్తున్న లీటరుకు రూ. 4 ప్రోత్సాహకం నార్మాక్స్, కరీంనగర్, ముల్కనూర్ పాల సహకార సంఘాల పరిధిలోని రైతులకు కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నార్మాక్స్ పరిధిలో దాదాపు 70వేల మందికి లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం ఏడాదికి రూ.125కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని సమాచారం. అలాగే పై నాలుగు సంఘాలకు చెందిన 2.17లక్షల మందికి పాడి బర్రెలను పంపిణీ చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. ఒక్కొక్క యూనిట్ ధరను రూ.80వేలుగా నిర్ణయించారు. ఈ పథకం ద్వారా ఇతరులకు 50శాతం, ఎస్సీ, ఎస్టీలకు 75శాతం సబ్సిడీపై పాడి బర్రెలను పంపిణీ చేయనున్నారు. ఇందుకు అవసరమయ్యే రూ.971కోట్లను ఎన్సీడీసీ, నాబార్డు లేదా వాణిజ్య బ్యాంకుల నుంచి రుణంగా తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. జిల్లా పరిధిలో నార్మాక్స్ కింద 27 సొసైటీలు, 50 పాల సేకరణ కేంద్రాలుండగా, 2,600 మంది లబ్ధి చేకూరనుంది. ఇక, సర్కార్ చర్యలతో భవిష్యత్తులో వ్యవసాయరంగ అభివృద్ధితో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

- పరిగి, నమస్తే తెలంగాణ

సీఎం కేసీఆర్
రైతుల పక్షపాతి
- వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు
- ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు
- తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని పలువురి ప్రశంసలు

16


బుగ్గరామలింగేశ్వరాలయంలో బారులు తీరిన భక్తులు

ఉత్సాహంగా
కొత్త పండుగ
- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- ఆలయాలు, చర్చిల్లో భక్తుల రద్దీ
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి

లోపలి పేజీల్లో..


చికిత్స పొందుతున్న సంధ్యారాణి

చెట్టును ఢీకొన్న కారు
- ఒకరు మృతి... మరో ముగ్గురికి గాయాలు
- ఓ వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్న కుటుంబం
- పరిగి మండలం మిట్టకోడూర్, లాఖ్నాపూర్ గేట్ సమీపంలో ఘటన

7



పాడి పండుగ

-పాడి రైతులకు సర్కారు వరం -సీఎం కేసీఆర్ హామీ మేరకు రైతులకు పాడి బర్రెల పంపిణీకి ఏర్పాట్లు

-2.17లక్షల మందికి సబ్సిడీ బర్రెలు -రూ.971కోట్లతో అంచనాలు సిద్ధం చేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు

పరిగి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర అవసరాలకు తగ్గట్లు పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు సబ్సిడీపై పాడి బర్రెల పంపిణీకి సర్కారు శ్రీకారం చుట్టనున్నది. సీఎం కేసీఆర్ చేసిన హామీల అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వ్యవసాయాభివృద్ధికి తోడుగా పాడి పరిశ్రమకు చేయూత అందించి సర్కారు ఆదుకోవాలని నిర్ణయించింది. రోజువారీగా అవసరమయ్యే పాలు రాష్ట్రంలోనే ఉత్పత్తి జరుగాలంటే పాడి పరిశ్రమాభివృద్ధి ఒక్కటే మార్గమని ప్రభుత్వం భావించింది. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రతి రోజు అవసరమయ్యే పాలు ఇక్కడే ఉత్పత్తి జరిగితే దిగుమతులు ఉండకుండా చూడాలన్నది సర్కారు చక్కటి ఆలోచన చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో పాడిరైతులతో నిర్వహించిన సమావేశంలో సీఎం కేసీఆర్ అనేక వరాలు ప్రకటించారు. ఇందులో ప్రధానమైనవి అప్పటికే విజయ డెయిరీ పరిధిలో పాలు పోస్తున్న రైతాంగానికి ఇస్తున్న ప్రోత్సాహకం నార్మాక్స్(నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్), కరీంనగర్, ముల్కనూర్ పాల సహకార సంఘాల పరిధిలోని పాడి రైతులకు వర్తింపజేస్తామని సీఎం ప్రకటించారు. తద్వారా ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలో గల నార్మాక్స్ పరిధిలో పాలు పోస్తున్న సుమారు 70వేలమంది పాడి రైతులకు లాభం కలుగుతుంది. రాష్ట్రంలోని నాలుగు సహకార సంఘాల పరిధిలో మొత్తం 2.17లక్షలమంది పాడి రైతులకు ఈ ప్రోత్సాహం అందజేస్తున్నారు. పాడిరైతులకు లీటరుకు 4 రూపాయల చొప్పున ఇస్తున్నటువంటి ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల రైతులలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకుగాను ప్రభుత్వం ఏడాదికి 125కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. నార్మాక్స్ పరిధిలో ఈ ప్రోత్సాహక డబ్బులు రెండు నెలలపాటు నార్మాక్స్ సంస్థ ద్వారా వారు అందజేశారు. మిగతా నెలలకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత రైతులకు ప్రోత్సాహక డబ్బులు అందించనున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డబ్బులు విడుదల కానున్నట్లు తెలిసింది. రైతులకు ఇచ్చిన హామీ మేరకు పాడి బర్రెల పంపిణీకి అవసరమైన అన్ని చర్యలు సర్కారు చేపట్టింది. పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో వివిధ జిల్లాల పాడి రైతులతో నిర్వహించిన సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు. లీటరుకు 4 రూపాయలు అందజేసే ప్రోత్సాహాన్ని విజయ డెయిరీ రైతులకు ఇస్తున్నట్లుగానే నార్మాక్స్(నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్), కరీంనగర్, ముల్కనూర్ సొసైటీల పరిధిలోని పాడి రైతులకు వర్తింపజేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రోత్సాహకం పథకం అమలులోకి వచ్చింది. ఇకపోతే సబ్సిడీపై బర్రెల పంపిణీ కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

2.17లక్షలమందికి సబ్సిడీపై బర్రెల పంపిణీ..

సబ్సిడీపై పాడిబర్రెలు అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించగా, అందుకు సంబంధించి పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. విజయ డెయిరీతోపాటుగా నార్మాక్స్, కరీంనగర్, ముల్కనూర్ సొసైటీల పరిధిలో 2.17లక్షల మంది రైతులకు పాడిబర్రెలు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించారు. నాలుగు సహకార సంఘాలలోని రైతులందరికీ సబ్సిడీపై బర్రెలు అందజేయాలని నిర్ణయించడంతో ఎంత మేరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు తయారు చేశారు. 2.17లక్షలమంది పాడిరైతులకు సబ్సిడీపై బర్రెలు అందజేసేందుకు 971కోట్ల రూపాయలతో పశుసంవర్ధక శాఖ అధికారులు అంచనాలు రూపొందించారు. సహకార డెయిరీల సభ్యులకు ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ బర్రెల యూనిట్ ధరను రూ.80వేలుగా నిర్ణయించారు. నాలుగు సొసైటీల సభ్యులలో ఆయా వర్గాల రైతులకు సబ్సిడీ పోను బర్రెలు కొనుగోలుకు అవసరమయ్యే 971కోట్లు ఎన్సీడీసీ, నాబార్డు లేదా వాణిజ్య బ్యాంకుల నుంచి రుణంగా తీసుకునేందుకు అనుమతించాలని పశు సంవర్ధక శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. 10.5శాతం వడ్డీతో ప్రభుత్వ హామీతో రుణం ఇచ్చేందుకు ఎన్సీడీసీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే రుణం పొందడంతోపాటు వెంటనే సబ్సిడీ బర్రెలు అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో నెల రోజు రోజుల వ్యవధిలో ఈ పథకాన్ని ప్రారంభించాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ పథకం కింద ఇతరులకు 50శాతం సబ్సిడీపై, ఎస్సీ, ఎస్టీ రైతులకు 75శాతం సబ్సిడీపై పాడి పశువులు కొనివ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రధానంగా రాష్ట్రంలో కోటి 3లక్షల కుటుంబాలు ఉండగా రోజుకు సుమారు కోటి లీటర్ల పాలు తాగాల్సి ఉండగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల లీటర్లు పాల ఉత్పత్తి జరుగుతున్నట్లు సీఎం ప్రకటించిన గణాంకాలు చెబుతున్నాయి. దీంతో సాధ్యమైనంత త్వరగా పాడి పశువులు కొనుగోలు చేసి ఇవ్వడం ద్వారా 10లక్షల లీటర్లు పాల ఉత్పత్తికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని చెప్పవచ్చు. రాష్ట్రంలోని నాలుగు సహకార సంఘాల పరిధిలో 2.17లక్షల మంది పాడి రైతులకు సబ్సిడీ బర్రెలు అందించనుండగా నార్మాక్స్ పరిధిలో సుమారు 70వేల మంది రైతులకు మేలు కలుగుతుందని చెప్పవచ్చు. ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలో నార్మాక్స్‌లో 600 సొసైటీలు ఉండగా, వాటిలో 70వేలమంది పాడి రైతుల ద్వారా ప్రతిరోజు సుమారు లక్ష లీటర్లు పాల సేకరణ జరుగుతున్నది. ఇకపోతే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో 39 సొసైటీలు, 90 పాల సేకరణ కేంద్రాలుండగా వాటిలో 5వేలమంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ప్రతి రోజు ఉమ్మడి రంగారెడ్డిలో 9,600 లీటర్లు పాలు సేకరిస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలో నార్మాక్స్ కింద 27 సొసైటీలు, 50 పాల సేకరణ కేంద్రాలుండగా ప్రతిరోజు సుమారు 5వేల లీటర్లు పాలు సేకరిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని 2,600మంది పాడి రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. త్వరలోనే సబ్సిడీపై బర్రెలు పంపిణీ జరగనున్నాయి.

పెరుగనున్న పాల ఉత్పత్తి..

సర్కారు త్వరలోనే సబ్సిడీపై బర్రెల పంపిణీకి రంగం సిద్ధం చేస్తుండడంతో జిల్లావ్యాప్తంగా పాల ఉత్పత్తి పెరుగుతుందని చెప్పవచ్చు. మేలు రకాలైన పాడి బర్రెల పంపిణీ ద్వారా ప్రతి రైతు వ్యవసాయానికి అనుబంధంగా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. తద్వారా పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగేందుకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుందని రైతాంగం పేర్కొంటున్నారు. 2.17లక్షల మందికి ఒకేసారి సబ్సిడీపై బర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించడం సాహసోపేతమని వారు అభిప్రాయపడుతున్నారు. ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణ ఇప్పటికే జాతీయ సగటు కంటే అత్యధిక వృద్ధి రేటుతో దేశంలోనే నెంబర్-1 గా నిలిచిన నేపథ్యంలో మిగతా రంగాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవనం మరింత మెరుగుపడేందుకు సర్కారు చర్యలు తీసుకుంటున్నది. వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందజేసే కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రారంభించింది. అలాగూ. ప్రతి రైతుకు మే నెల నుంచి ఎకరాకు 4వేల రూపాయలు చొప్పున రెండు పంటలకు 8వేల రూపాయలు పెట్టుబడిగా అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు భూ రికార్డుల శుద్ధి తర్వాత నిజమైన రైతులకు లబ్ధి చేకూర్చడానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నది. మరోవైపు ప్రాజెక్టుల నిర్మాణంతో, మిషన్ కాకతీయతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగనుంది. దీనికితోడుగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా పాల ఉత్పత్తి పెంపునకు సర్కారు చేస్తున్న సన్నాహాలు సత్ఫలితాలు అందిస్తాయని చెప్పవచ్చు.

సబ్సిడీపై బర్రెల పంపిణీ చక్కటి కార్యక్రమం....

-బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి (నార్మాక్స్ డైరెక్టర్)



పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం సర్కారు సబ్సిడీపై బర్రెలు అందించాలని నిర్ణయించడం గొప్పవిషయం. రాష్ట్రంలోని నాలుగు పాల సహకార సంఘాల్లోని 2.17లక్షల మంది రైతాంగానికి సబ్సిడీపై బర్రెలు అందించాలని సంకల్పించడమే అత్యంత సాహసోపేతమైంది. సబ్సిడీపై బర్రెలు పంపిణీ చేయడం ద్వారా పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగనుంది.

రైతుల జీవన విధానంలో మార్పులు..

-గొల్ల శ్రీనివాస్

(దోమ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్)



సబ్సిడీపై బర్రెలు అందజేయాలని సర్కారు తీసుకున్న నిర్ణయంతో రైతుల జీవన విధానంలో అనేక మార్పులు రానున్నాయి. ఇప్పటికే పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి రైతుల కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుస్తున్నది. గతంలో ఎప్పుడు లేనివిధంగా సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద పాడి రైతులకు వరంలా మారుతున్నది. ఇప్పటికే ప్రతి లీటరు పాలకు 4 రూపాయలు ప్రోత్సాహకం అందజేస్తున్న ప్రభుత్వం సబ్సిడీపై బర్రెలు ఇవ్వడం మంచి కార్యక్రమం.

క్షీర విప్లవం..

-ఎండీ మొయినుద్దీన్ (పాడి రైతు, ఉదన్‌రావుపల్లి)



రాష్ట్రంలోని నాలుగు సహకార సంఘాల పరిధిలో 2.17లక్షల మంది పాడి రైతులకు సబ్సిడీపై బర్రెలు కొనుగోలు చేసి ఇవ్వాలని సర్కారు నిర్ణయించడంతో క్షీర విప్లవం రాబోతుందని చెప్పవచ్చు. పాడి రైతులకు సబ్సిడీపై బర్రెల పంపిణీ కార్యక్రమం పాల ఉత్పత్తి గణనీయంగా పెరగడానికి, పాడి రైతుల ఆదాయం పెంపొందడానికి దోహదం చేస్తుంది. సోమవారం నుంచి వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందిస్తుండడం హర్షణీయం.

అనాథల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలి

వికారాబాద్ డీఎస్పీ శిరీష



అనాథ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన వికారాబాద్ డీఎస్పీ శిరీష

వికారాబాద్, కలెక్టరేట్ : నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని వికారాబాద్ డీఎస్పీ శిరీష అన్నారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా ఎస్పీ అన్నపూర్ణ ఆదేశానుసారం జిల్లా పోలీస్ అధికారులు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనాథ పిల్లలకు, దవాఖానలు, శిశుగృహాల్లో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేయించి వారితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డీఎస్పీ శిరీష మాట్లాడుతూ అనాథ పిల్లలతో నూతన సంవత్సరం ఆనందంగా గడిపించినప్పుడే నిజమైన వేడుకలు జరిపినట్టు అవుతుందని అన్నారు. ప్రత్యేక పండుగలు, స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నప్పుడు ఈ విధంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారికి కొండంత మనోధైర్యం పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు అనాథల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించి, వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సూచించారు.

వికారాబాద్

ntnews.com ntvikarabad.com

పని చేయని మంచి నీటిబోర్లు



నీళ్లు రాని బోరును చూపిస్తున్న వార్డు సభ్యుడు చంద్రయ్య

మోమిన్‌పేట : గత మూడు రోజులుగా ఎన్కతల గ్రామంలో మంచినీటి ఎద్దడితో గ్రామస్తులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మంచి నీటి సరఫరా కొరకు వేసిన బోర్లలో నీటి మట్టం తగ్గడంతో మంచి నీటి కొరకు గ్రామస్తులు పడరాని పాట్లు పడుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో మలికార్జునస్వామి, ఉర్దూ మీడియం పాఠశాల, బస్ స్టాండ్ సమీపంలో వేసిన బోర్ల నుండి గత కొన్ని రోజులుగా సరిపోయేంత నీళ్లు రాకపోవడంతో గ్రామంలో గత వారం రోజులుగా నీటి కష్టాలు ఉండేవని గత మూడు రోజులుగా పూర్తి స్థాయిలో నీరు బోర్ల నుండి రాకపోడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని వార్డు సభ్యుడు చంద్రయ్య పేర్కొన్నారు. నీటి మట్టం తగ్గిన బోర్లలో ఫ్రెషింగ్ చేయించి మంచి నీటి కొరకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొనసాగించండి

నవాబుపేట : సహకార సంఘం ద్వారా నవంబర్‌లో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మరో వారం రోజులు కొనసాగించాలని మండల రైతులు అధికారులను కోరుతున్నారు. రైతుల వద్ద మొక్క జొన్నలు నిలువలు ఉన్నాయని ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాన్ని కొనసాగించాలని అన్నారు. సంచులు కూడా మంచివి సరఫరా చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాన్ని మూసి వేస్తున్నామని నిర్వహణాధికారులు చెప్పుతున్నారని దీంతో మొక్క జొన్నల నిల్వలు ఉన్న రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. నూర్పిడి యంత్రాలు సకాలంలో లభించక పోవడంతో కొందరు రైతులు మొక్క జొన్నల నూర్పిడి ఇప్పుడిప్పుడే చేస్తున్నారని కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల పాటు కొనసాగించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డికి నాయకుల శుభాకాంక్షలు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కోట్‌పల్లి : మండల టీఆర్ఎస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య తదితరులు నూతన ఏడాది సందర్భంగా మంత్రి నివాసంలో మంత్రి మహేందర్‌రెడ్డిని సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకటయ్య, సత్యం, మాణిక్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

రేపటి నుంచి యోగా శిబిరం ప్రారంభం

వికారాబాద్, కలెక్టరేట్ : పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో రేపటి నుంచి సాయంత్రం 5:30గంటలకు ప్రత్యేక యోగా శిబిరం ప్రారంభిస్తున్నట్లు యోగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు అనంతయ్య, వీరేశంలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుంచి 9వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పురుషులకు, మహిళలకు, యువకులకు యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హరిద్వార్‌లో యోగా శిక్షణ పొందిన శిక్షకుల ద్వారా యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

బీపీ, షుగర్, థైరాయిడ్, స్థూలాకాయం, అస్తమా లాంటి ధీర్ఘ కాలిక రోగాలను కూడా యోగా ద్వారా నయం చేసుకోవచ్చునని తెలిపారు. ఇందుకు సంబంధించినటువంటి ప్రత్యేక మెలుకువలను తెలియజేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు అ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక యోగా శిబిరాలను విజవయంతం చేయాలని వారు కోరారు.

ఘనంగా నూతన ఏడాది వేడుకలు ...



కొత్త ఏడాది కేక్‌ను కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు



శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గేటువనంపల్లిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

అందరి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే సంజీవరావు

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

దేవాలయాల్లో ప్రజల పూజలు,అభిషేకాలు

చిన్నారుల కేరింతలు

అర్ధరాత్రివేళ కొత్త ఏడాది కేక్‌ల కటింగ్

వికారాబాద్ టౌన్ : ప్రజలు ఏడాదంతా సంతోషంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటు ముందుకు సాగి జీవితంలో సుఖసంతోషాలు పొందాలని వికారాబాద్ ఎమ్మెల్యే బీ.సంజీవరావు అన్నారు. ఆదివారం రాత్రి వికారాబాద్ పట్టణంలోని రత్నారెడ్డి గార్డెన్‌లో నూతన ఏడాది వేడుకలను టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి కష్టనష్టాలు ఉంటాయని వాటిని తట్టుకుని ముందుకు సాగినప్పుడే జీవితంలో పైకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ మంచి విజయాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు అందించని అభివృద్ధి పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ ముత్తహర్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఆయా మండలాల టీఆర్ఎస్ నాయకులు, మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం

మండలంలో యువకులు, పిల్లలు, పెద్దలు నూతన ఏడాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు తొరుమామిడి, బొపునారం, బస్వపూర్, రొంపల్లి, సల్బత్తాపూర్, యాచారం, మాలసోమారం తదితర గ్రామాల్లో యువకులు ఆదివారం రాత్రంతా ఉత్సాహంగా సంబురాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కొత్త ఏడాది కేకును కోసి ఒకరికొకరు తినిపించుకున్నారు.

నవాబుపేట

మండల ప్రజలు నూతన ఏడాది వేడుకలను గురువారం అర్ధరాత్రి మొదలుకొని సోమవారం సాయంత్రం వరకు ఘణంగా జరుపుకున్నారు. కేకులు కట్‌చేసి మిఠాయిలను పంచుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. డీజేలను ఏర్పాటు చేయకూడదని పోలీసులు హెచ్చరించడంతో డీజేల సందడి కనిపించలేదు. అయినప్పటికీ యువత కేరింతల మధ్య నూతన ఏడాది వేడుకలను ఆస్వాదించారు. అదే విధంగా సోమవారం ఉదయం ఆయా దేవాలయాలకు వెళ్లి దేవుళ్లకు పూజలు చేశారు. ఈ ఏడాది శుభాలు కలుగాలని వేడుకున్నారు.

మోమిన్‌పేట

సోమవారం నూతన ఏడాది సందర్భంగా మండలంలో పలు గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత ఏడాది నుండి నేటి వరకు లోకాన్ని కాపాడినందుకు దేవుడికి కృతజ్ఞతగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని మెథడిస్టు చర్చి పాస్టర్ భాస్కర్ తెలిపారు. నూతన ఏడాది పురష్కరించుకుని ఆదివారం రాత్రి నుండి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభించి అర్ధరాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ నూతన ఏడాదికి స్వాగతం పలికినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సంఘ వాగ్దానాల పేరిట దేవుని వాక్యాలను క్రైస్తవులకు అందజేశారు. చర్చిలలో ప్రేమ విందు ఏర్పాటు చేసుకున్నారు.

ధారూరు

నూతన ఏడాది వేడుకలను సోమవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన ఏడాదిని పురస్కరించుకుని ప్రజలు తమ తమ ఇండ్ల ముందు అందమైన నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ ముగ్గులను వేశారు. తమ తమ ఇండ్లల్లో పిండి వంటలను వండుకుని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఆనందంగా గడిపారు. నూతన ఏడాదిని పురస్కరించుకుని మండల ప్రజలు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చిన్నారులు ఆటా పాటలతో అలరించారు.

వికారాబాద్ రూరల్

వికారాబాద్ పట్టణంలోని పాత మహిళా పోలీస్‌స్టేషన్ అవరణలో న్యాక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం కొనసాగుతుంది. ఈ సందర్భంగా అందులో శిక్షణ పొందుతున్న మహిళలు నూతన ఏడాది వేడుకలను చక్కగా ముగ్గులు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం శిక్షకురాలు లలిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదిలో మంచి అవకాశాలను పొందాలని ఆమె కోరుకున్నారు. న్యాక్ ఆధ్వర్యంలో నేర్చుకున్న శిక్షణ ద్వారా పది మందికి ఉపయోగపడాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఎడాది పాటు ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పావని, శిల్ప, లావణ్య, జ్యోతి, రమాదేవి, విజయలక్ష్మి, సంధ్య, అశ్విని, సావిత్రి, పావని, స్వాతి, వసంత, స్వరూప, అరుందతి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేటలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



న్యాక్ కేంద్రంలో ముగ్గులు వేసిన మహిళలు



ధారూరులో నృత్యం చేస్తున్న చిన్నారులు

అందరిలో సేవాభావం ఉండాలి : డీఎస్పీ శిరీష



యజ్ఞ ఫౌండేషన్ చిన్నారులతో మాట్లాడుతున్న డీఎస్పీ శిరీష



చిన్నారులకు బూట్లను పంపిణీ చేస్తున్న పోలీసులు

వికారాబాద్ టౌన్ : ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని వికారాబాద్ డీఎస్పీ శిరీష అన్నారు. సోమవారం నూతన ఏడాదిని పురస్కరించుకుని ధన్నారం గ్రామంలో ఉన్న యజ్ఞ ఫౌండేషన్‌లో ఉన్న అనాథ పిల్లలకు బూట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కొంపల్లి అనాథ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బియ్యాన్ని, తదితర సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సేవాభావం కలిగిన వారు చాలా గొప్పవారని ఇతరులకు సేవ చేయడం వల్ల ఎదుటి వారిని ఆదుకోగలిగిన వారిమి అవుతారన్నారు. మనకు తోచిన సహాయం చేయడం వల్ల ఎదుటివారు ఎంతో మేలు పొంది వారి హృదయంలో చోటు సంపాదించుకున్నవారు అవుతారన్నారు. ప్రతి ఒక్కరు తమ స్థోమతను బట్టి అనాథలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సీఐ వెంకట్‌రామయ్య, ధారూరు సీఐ ఉపేందర్, మోమిన్‌పేట సీఐ శ్రీనివాస్, మహిళ సీఐ నిర్మళ, వికారాబాద్ ఎస్సై సురేశ్, ఏడుకొండలు ఉన్నారు.

Mean deviation of 6,7,10,12,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M)

$=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

$= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} =$

$\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} =$

$\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} =$

$\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20-30	30-40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right] =$ 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|\,x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right] =$

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i = 3+5+9+5+4+3+1 = 30$ and $\Sigma f_i x_i =$

4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+ 32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i x (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-companies	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవససరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్ధపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

అంతటా న్యూ ఇయర్ జోష్

అర్ధరాత్రి నుంచే మొదలైన సందడి
కేక్‌లు కట్‌చేసి తెలుపుకున్న శుభాకాంక్షలు
ఆలయాల్లో పూజలు..చర్చిల్లో ప్రార్థనలు
నియోజకవర్గ పరిధిలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

తాండూరు, నమస్తే తెలంగాణ/ తాండూరు టౌన్/తాండూరు రూరల్ / పెద్దేముల్: నియోజకవర్గ పరిధిలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత యువత కేరింతల నడుమ 'హ్యాపీ న్యూ ఇయర్'ను ఉత్సాహంగా స్వాగతించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహితులకు, బంధువులకు ఫోన్‌ల ద్వారా న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఇంటి గుమ్మాల ముందు పలు రకాల డిజైన్లలో 'హ్యాపీ న్యూ ఇయర్'ను ముగ్గులు వేసి కొత్త సంవత్సర స్వాగతం పలికారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ కన్పించింది. సమీప ఆలయాలకు వెళ్లి దైవదర్శనాలు చేసుకొని తమకు అన్ని అనుకూలంగా జరగాలని భక్తులు మొక్కుకున్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవులలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవ సందేశాన్ని, ఏసు క్రీస్తు బోధనలు ప్రబోధించారు. కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగుతామని పలువురు వ్యక్తం చేశారు.



తాండూరు టౌన్ : కేక్ కట్‌చేస్తున్న డీఎస్పీ రామచంద్రుడు, పోలీస్ సిబ్బంది



తాండూరు టౌన్ : కేక్‌ల కోసం బేకరి ముందు ఇలా...



తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



తాండూరు రూరల్ : పట్టణ పరిధిలోని భూ కైలాస్ ఆలయం వద్ద భక్తుల సందడి



తాండూరు టౌన్: ఆలయంలో 2018 అలంకరణలో శివలింగం

వీరశైవ యువ దళ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీరశైవ ప్రతినిధులు తదితరులు

తాండూరు టౌన్ : వీరశైవ యువ దళ్ – 2108 క్యాలెండర్‌ను సోమవారం తాండూరు పట్టణంలోని భావిగి భద్రేశ్వర ఆలయంలో వీరశైవ యువదళ్ అధ్యక్షుడు పటేల్ ప్రవీణ్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణ ఎస్సై సురేందర్‌రెడ్డి, వెంకటేశ్‌తో పాటు యువదళ్ ప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేందర్‌రెడ్డి, వెంకటేశ్ మాట్లాడుతూ సంఘాలతో ఐక్యమత్యం వస్తుందన్నారు. సమ సమాజ నిర్మాణంలో సంఘాల పాత్ర కీలకమైనదన్నారు. కార్యక్రమంలో భావిగి భద్రేశ్వర ఆలయం చైర్మన్ శెట్టి అమితానంద్, వీరశైవ సమాజం ప్రతినిధులు గాజుల శాంతుకుమార్, రవికుమార్, సందీప్, పటేల్ విజయ్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న వాసవి క్లబ్ నూతన కార్యవర్గం

తాండూరు టౌన్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తాండూరు శాఖ నూతన కార్యవర్గ పదవీప్రమాణ స్వీకారోత్సవం సోమవారం పట్టణంలో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు రొంపల్లి సంతోశ్‌కుమార్, కార్యదర్శి నరేశ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు సభ్యులు, సలహాదారులు తమ పదవికి న్యాయం చేస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవ కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కుల మతాలకతీతంగా సహాయం అందిస్తామన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

బషీరాబాద్ : దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములకు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం టీఆర్ఎస్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్ ప్రసాద్ సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో 30 మంది స్వాములు పాల్గొని భిక్ష స్వీకరించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు చేశారు. ఇందులో భాగంగా భక్తి గీతాలు ఆలపించారు.

అనాథలను ఆదరించాలి



అనాథలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై లక్ష్మయ్య

బషీరాబాద్: అనాథలను ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లో ఉంటున్న అనాథలకు సొంతంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. వారిని మనలో ఒక్కరిగా చూసి చేతనైనంత సహాయం చేయాలని సూచించారు. ఎలాంటి తోడు లేనివారికి సహా యం చేస్తే వారు ఎంతో సంతోషిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో విధంగా చేయూతనందించాలన్నారు.

నిరంతర కరంటు .. అన్నదాతల హర్షం



చెరుకు పంటకు నీటిని పారిస్తున్న రైతు



పొలంలో నీరు పోస్తున్న బోరు

వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అర్ధరాత్రి నుంచి 24 గంటలు విద్యుత్ సరఫరా చేపట్టడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులంతా ఆనంద పరవశంలో తేలియాడుతున్నారు. సీఎం కేసీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సీఎం నిర్ణయంతో తమకు ఎలాంటి చింతలేకుండా పోయిందని పలువురు రైతులు చెప్పారు.

– పెద్దేముల్


కాగ్నావాగులో కర్ణాటక స్మగ్లర్లు

-తెలంగాణ హద్దుల్లో ఇసుక తవ్వకాలు -కర్ణాటక పొలాల్లో నిల్వలు -కొన్నాళ్లుగా జోరుగా సాగుతున్న దందా



కాగ్నా వాగులో తవ్వి నిల్వ చేసిన ఇసుక

తాండూరు, నమస్తే తెలంగాణ : కాగ్నా ఇసుకను కర్ణాటకకు చెందిన స్మగ్లర్లు పెద్దఎత్తున అక్రమంగా కొల్లగొడుతున్నారు. వాగులో సగభాగం తమదేనంటూ అక్రమాలకు ఒడిగడుతున్నారు. ఈ వ్యవహారం మన ప్రాంత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి తెలిసినా వారు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగ్నా వాగులో మన భాగంలో భారీగా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నా గుట్టలుగా పెద్దఎత్తున నిల్వ చేసిన ఇసుకను మాత్రం సీజ్ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే కాగ్నా వాగులో తాండూరు మండలం గోనూరు, బషీరాబాద్ మండలం నవాంధ్గి వద్ద వాగులో మైనింగ్ శాఖ అనుమతుల(పర్మిట్ల ద్వారా) ఇసుకను తరలిస్తున్నది. ప్రభుత్వ ఇసుక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతున్నది. అయితే మన ప్రాంతంలో కాగ్నా వాగులో ఉన్న దాదాపు 15 కిలోమీటర్ల సరిహద్దులో మాత్రం కర్ణాటక స్మగ్లర్లు రెచ్చిపోయి తవ్వకాలు సాగిస్తున్నారు. ఇలా తవ్వి తీసిన ఇసుకను కర్ణాటక వైపున ఉన్న పొలాల్లో నిల్వ చేసి అక్రమంగా నిర్ణీత ప్రదేశాలకు తరలిస్తున్నారు. దీంతో వీరి వ్యాపారం మూడు పూవ్వులు, ఆరుకాయలు అన్న చందంగా సాగుతున్నది. కర్ణాటక భాగంగా చెప్పుకుంటున్న ప్రదేశాన్ని వదిలిపెట్టి వ్యూహాత్మకంగా మన భాగంలోనే పెద్దఎత్తున తవ్వకాలు చేపట్టడడంతో వాగులో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. బషీరాబాద్ మండలం పరిధిలో నవాంధ్గి, గంగ్వార్, క్యాద్గిరా, జీవన్గీ గ్రామాలమీదుగా దాదాపు 15 కిలోమీటర్ల పొడవులో కాగ్నావాగు ప్రవహిస్తున్నది. వాగు ఆవలివైపు జెట్టూరు, పోతంగల్, అల్కోడా గ్రామాలు కర్ణాటక గ్రామాలుగా ఉన్నాయి. ఆయా గ్రామాల మీదుగా కర్ణాటకకు చెందిన ఇసుక స్మగ్లర్లు అక్రమంగా ఇసుకను తమ ప్రాంతమని తరలించుకు వెళ్తున్నారు. ఇప్పటికే రూ. కోట్ల విలువైన ఇసుక ఇలా అక్రమంగా తరలివెల్లింది. ఇప్పటివరకు సన్నటి ఇసుకను కొల్లగొట్టిన వారు ఇప్పుడు దొడ్డు ఇసుకను కూడా వదలడం లేదు. ఇసుకను అక్రమంగా తవ్వి తరలించడంతో మన ప్రాంతంలోని పరివాహక పొలాలు వరదలు వస్తే నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. వాగులో దాదాపు 5 మీటర్ల నుండి 8 మీటర్ల లోతులో అక్రమంగా తవ్వకాలు చేపట్టడంతో వాగులో పెద్ద గోతులు ఏర్పడి పశువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగ్నా వాగులో కర్ణాటక ఇసుక స్మగ్లర్ల వల్ల దాదాపు 15 కిలోమీటర్ల పొడవులోని వాగులో కనీసం 6 కిలో మీటర్ల దూరం అంటే దాదాపు 300 ఎకరాల విస్తీర్ణంలో తవ్వకాలు జరిగాయి. దీంతో వేల టన్నుల ఇసుక తవ్వకాలకు కరిగిపోయింది. మన భాగంలో ఇసుకను అక్రమంగా తవ్వినా అధికారులు పట్టించుకోని తీరు పలు విమర్శలకు తావిస్తున్నది. కొందరి ప్రోత్సాహంతోనే ఇలా అక్రమంగా కర్ణాటక వాసులు అక్రమంగా ఇసుకను తవ్వుతున్నారని పేర్కొంటున్నారు. తాండూరు ప్రాంతంలో టన్ను ఇసుకను ప్రభుత్వ పరంగా రూ. 500కు విక్రయిస్తున్నారు. అయితే ఒక ఇంటికి కేవలం నాలుగు ట్రాక్టర్లు(12 టన్నుల) ఇసుకను మాత్రమే ఇలా ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తున్నారు. దీంతో ఒక ఇంటికి దాదాపు 30 ట్రాక్టర్ల నుంచి 40 ట్రాక్టర్ల వరకు (అంటే 90 టన్నుల నుంచి 120 టన్నుల ఇసుక) అవసరమవుతున్నది. అయితే కాగ్నా వాగులో లభ్యత ఆధారంగా తక్కువ మొత్తంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇసుక విక్రయించడంతో మార్కెట్‌లో కరీంనగర్, విజయవాడ తదిరత ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన ఇసుకను టన్నుకు దొడ్డు ఇసుకను రూ. 1200 నుంచి 1300 ధరకు విక్రయిస్తుండగా సన్న ఇసుకను రూ. 1600 నుంచి 1800 వరకు విక్రయిస్తున్నారు. ఇలా ప్రజలు ఇసుక కొనుగోలుకు ఇబ్బందులు పడుతుంటే అక్రమార్కులు మాత్రం ముఖ్యంగా రాత్రివేళల్లో ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. తాండూరు ప్రాంతంలో కూడా కొన్నిచోట్ల ఇసుకను కాగ్నావాగులో నుంచి రాత్రివేళ అక్రమంగా తరలిస్తున్నారని పలువురు చెబుతున్నారు.



అక్రమంగా ఇసుక తరలించేందుకు స్మగ్లర్లు వేసుకున్న షెడ్డు

కనుమరుగవుతున్న బంజరుదొడ్లు

నాడు బంజరుదొడ్ల సాక్షిగా పంచాయితీలు.. నేడు పోలీస్‌స్టేషన్లలో తగాదాల పరిష్కారం



చెత్తకు నిలయంగా మారిన ధన్నారం బంజరుదొడ్డి

వికారాబాద్ రూరల్ : నాడు గ్రామాల్లో ఏ చిన్న తగాదాలు వచ్చినా గ్రామం నడిబొడ్డులో ఉన్న రచ్చకట్ట వద్ద పెద్దల సమక్షంలో పరిష్కారం అయ్యేవి. పోలీస్‌స్టేషన్లకు వెళ్లేవారు కాదు. రాత్రి సమయంలో ఎవరైనా దొంగతనం చేసి పట్టుబడితే రాత్రికి రాత్రికి దొంగను పట్టుకుని గ్రామంలో ఉన్న బంజరుదొడ్డిలో వేసేవారు. ఆ రాత్రింతా గ్రామంలో ఉన్న కావలికారు ఆ దొంగకు కాపాలాగా ఉండేవారు. ఉదయం రచ్చకట్ట వద్ద పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి న్యాయం చెప్పేవారు.

బంజరుదొడ్డిలే.. దొంగలకు జైళ్లు..

నాడు గ్రామాల్లో దొంగతనాలు చేసినా, ఎవరి పొలంలోనైనా పశువులు మేసి పంటలను నాశనం చేసినా ఆ మనుషులను, పశువులను బంజరుదొడ్డిలో బంధించేవారు. ఉదయం లేవగానే ఎవరైతే నష్టపోయినవారు ఉంటారో వారు పెద్దల వద్దకు వెళ్లి జరిగిన సమస్యను వివరించి న్యాయం చేయాలని కోరేవారు. పెద్దలు గ్రామంలో ఉన్న రచ్చకట్ట వద్దకు వచ్చి దొంగతనం నెపం మోపబడ్డ వారిని ప్రశ్నించి నేరానికి శిక్షతో పాటు కొంతమేరకు జరిమానా విధించేవారు. ఇలా గ్రామంలో ఎవరు పంటలను నాశనంచేసినా వారికి కూడా ఇదే పద్ధతిలో జరిమానాలు విధించేవారు. ఎవరు కూడా గ్రామంలోని పెద్ద మనుషులను కాదని పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కేవారు కాదు. కానీ నేడు బంజరుదొడ్డిలు చెత్తకు నిలయాలుగా మారాయి. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంలో పాత కాలం నాటి వసతులు కనుమరుగువుతున్నాయి. నేడు బంజరుదొడ్డిలకు, రచ్చకట్టలకు ఆదరణ లేకుండాపోయింది.

పశువులను బంజరుదొడ్డిలో పెట్టేవారు..

-కిష్టయ్య, పులుమద్ది

గ్రామీణ ప్రాంతాల్లో నాడు పశువులు ఎవరి పొలంలో పంటనైనా నాశనం చేస్తే పోలీస్‌స్టేషన్లకు వెళ్లేవారు కాదు. పశువులను బంజరుదొడ్డిలో పెట్టి ఉదయం పెద్దల సమక్షంలో తీర్పు చెప్పేవారు. పెద్దలు చెప్పిన శిక్షలకు గ్రామస్తులు సుముఖం చూపేవారు. ఎంత పెద్ద తప్పులైన పోలీస్‌స్టేషన్లకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కిరించుకునేవారు. గ్రామాల్లో ఇదే ఐక్యమత్యంతో కలసి ఉండి సమస్యలను పరిష్కిరించుకునేవారు.

బంజరు దొడ్డి అంటే భయం..

-హన్మంతు, మదన్‌పల్లి

గ్రామంలో పశువులు ఎవరి పంటలో మేసినా, లేక మనుషులు ఎవరి వద్దనైన నేరాలకు పాల్పడినా బంజరు దొడ్డిలో వేసేవారు. ప్రస్తుతం పోలీస్‌స్టేషన్‌లో కూడా అంత భయం ఉండదు కానీ, బంజరుదొడ్డిలో చిక్కితే చాలు గ్రామస్తులందరూ రచ్చకట్ట వద్ద కుర్చుని నేరస్తున్ని దోషిగా నిలబెట్టేవారు. అందరి మధ్యలో నిలబడితే గ్రామస్తులందరూ నేరస్తున్ని చూస్తూ తీర్పు చెప్పవారు. ఇలా ఎంతటి సమస్య అయినా గ్రామం నడిబొడ్డులోనే తీరిపోయేది. ఆ కాలంలో పోలీసులంటే కూడా గ్రామస్తులకు తెలియదు.

బంజర్‌దొడ్డి పదింతలు మేలు..

-శ్రీనివాస్‌గౌడ్, నారాయణపూర్ మాజీ సర్పంచ్

నాడు దొంగతనాలకు పాల్పడిన మనుషులను, పంటలను నాశనం చేసిన పశువులను బంజరుదొడ్డిలోనే ఉంచి, తెల్లవారు పంచాయతీలో తీర్పు చెప్పేవారు. నేడు పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లి సమస్యను పరిష్కరించుకుంటున్నారు. దీంతో ఇరువర్గాలకు కొంతమేరకు ఖర్చు అవుతుంది. అప్పట్లో ఎలాంటి ఖర్చులుఉండేవి కావు. నేడు మాత్రం నష్టం చేసినవారికి చెందుతుందో లేదో కాని వెనుక పైరవీకారులకు మాత్రం ముందుకు కాసులు వగైరా చెల్లించుకోవాల్సి వస్తున్నది.

చెట్టును ఢీకొన్న కారు, వ్యక్తి మృతి

-మరో ముగ్గురికి గాయాలు



మృతి చెందిన సత్తయ్య

పరిగి రూరల్ : కారు అదుపు తప్పి ఓ చెట్టును ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన పరిగి మండలం మిట్టకోడూర్, లఖ్నాపూర్ గ్రామాల గేట్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... పూడూరు మండలం మంచన్‌పల్లి గ్రామానికి చెందిన దోసె సత్తయ్య(38) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన అత్తవారి ఇల్లు అయిన ధారూరు మండలం రాజాపూర్ గ్రామానికి ఆదివారం ఉదయం తన భార్య సంధ్యారాణితో పాటు ఇద్దరు పిల్లలు వేణు, వైష్ణవిలతో కలిసి వెళ్లారు. అక్కడ జరిగిన ఫంక్షన్‌కు హాజరై తిరిగి రాత్రి 12 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కారులో మంచ్‌పల్లికి బయలుదేరారు. పరిగి మండలం మిట్టకోడూర్, లఖ్నాపూర్ గ్రామాల గేట్ సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్నది. దీంతో సత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంధార్యాణి, వేణు, వైష్టవిలకు గాయాలు అయ్యాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే సత్తయ్య కుటుంబ సభ్యులను పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన వేణు

లక్ష్మీపల్లిలో గడ్డివాము దగ్ధం

-దాదాపు రూ. 10వేలు నష్టం

కొడంగల్, నమస్తే తెలంగాణ : మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు అలుముకొని చెలరేగిన మెరుపులకు గడ్డివాము దగ్ధమై రూ.10వేలు నష్టం వాటిల్లింది. ఈ సంఘటన సోమవారం జరిగింది. బాధితులు కొత్తింటి హన్మప్ప అందించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన హన్మప్ప తను వేసిన వరిపంటతో అందివచ్చిన వరిగడ్డిని పశుగ్రాసం కోసం పొలంలో కల్లంలో భద్రపరచుకున్నాడు. పొలం మీదుగా విద్యుత్ తీగలు ఉండటంతో తీగలు ఒక్కసారిగా అలుముకొని చెలరేగిన మెరుపులు గడ్డికుప్పపై పడ్డాయి. దీంతో ఎండిన గడ్డికుప్పలో నిప్పు రగిలి మంటలు చెలరేగాయి. పశువు కోసం భద్రపరుచుకున్న గడ్డి అగ్నికి ఆహుతై బూడిదైంది. గడ్డి విలువ దాదాపు రూ.10వేలకు పైగానే ఉంటుందని బాధితుడు తెలిపాడు. పశువుల కోసం భద్రపరచుకున్న గడ్డి బూడిద కావడంతో పశుగ్రాసం ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి ఆదుకోవాలని అతడు కోరుతున్నాడు.

కొత్త బంగారు లోకం



మనకు కావాలి సొంతం

- పక్కా ప్లాన్‌తో సక్సెస్
- ఓడిపోయామని చింతవద్దు
- ఓటమికి పరిస్థితులే ప్రధాన కారణం
- బలహీనతల్ని గుర్తిస్తే సగం విజయం మీదే
- బలానికి తగిన కార్యచరణతో సాగాలి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : కొత్త సంవత్సరం వస్తోంది. కొత్త లక్ష్యాలేవో నిర్దేశించుకుని, ఆచరణకు పదునుపెట్టాలని చాలా మంది ప్రణాళికలు రచిస్తుంటారు. ఈ ప్రణాళికల్లో ఏడాది కాలం గడిచిపోయింది. ఏదో సాధించాలని రాసిపెట్టకున్న నిర్ణయాలన్నీ అమలుకాకుండానే కాలం చెల్లిపోయింది. గతించిన ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యదూరం సగానికి చేరుకోగానే ఏడాది గడిచిపోయింది. ఇప్పుడందరి మదినీ బాధపెట్టే ఆలోచనలివి. ఏమీ సాధించలేమని? ప్రయత్నించినా వేస్టని ఫిక్సయిపోయి కొందరు, ఈ ఎత్తుగడ పారలేదు. కొత్త అవకాశం కోసం కొత్త ఎత్తుగడలేస్తూ, సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. డిసెంబర్ 31 రాత్రికల్లా ఫైనల్ చేసి ఫస్ట్ మార్నింగ్ నుంచి అమలు చేయాలని ఆరాటపడుతున్నారు. ఆరాటం ఉండాలి. కానీ అందులో ఆవేశం ఉండకూడదు. ఓటమిలో మీ ప్రయత్న లోపమే కాదు పరిస్థితుల ప్రభావం కూడా ఉండొచ్చు. వందకు వంద మార్కులు వచ్చినా ఒక్కోసారి కోరుకున్న కాలేజీలో సీటు రాని పరిస్థితి. సీటు కోసం వంద మార్కుల ప్రశ్నాపత్రానికి జవాబులు రాసి నూటొక్క మార్కు తెచ్చుకోలేనట్లే అననుకూల పరిస్థితుల్లో తీవ్రప్రయత్నంతో సాధించాలనుకోవడం వ్యర్థం. గత ఓటమికి కారణాలు వెతకడం ఉత్తమం. ఈ కారణాలు వెతికేటప్పుడు ఎవరినీ వ్యక్తిగతంగా నిందించకుండా, మీలోని బల



హీనతల్ని గుర్తించేందుకు ఆలోచించండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకుంటే మీ బలం రెట్టింపవుతుంది.

రాసిపెట్టుకోండి...

విజయానికి కావాల్సింది బలమే. దానిని కూడగట్టుకునేందుకు ముందుగా మీకున్న బలమేమిటో రాసిపెట్టుకోండి. దానిపక్కనే మీ బలహీనతలేమిటో రాసిపెట్టుకోండి. బలానికి తగిన లక్ష్యాన్ని, అందుకు అనుగుణంగా కార్యచరణను రాసుకోండి. బలహీనతను అధిగమించే ఆచరణను రాసుకోండి. వాటిని ప్రతి రోజూ, ప్రతి సందర్భంలో గుర్తుచేసుకోండి. అంటే ఆ చిట్టాలను వల్లెవేయమని కాదు. మన లక్ష్యాన్ని, దానికోసం ఎంచుకున్న గమ్యాన్ని గుర్తుచేసుకుంటుంటే ప్రతి రోజూ మనం చేయాల్సిన పనిని చేస్తున్నామో? లేదో? ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం అలవాటవుతుంది. ఇలాంటి అలవాటుకోసం లక్ష్యాన్ని గుర్తుచేయడం కోసమే ఓ వాచినీ కొని పెట్టుకోండి. అది కనిపించిన ప్రతిసారీ మీకు మీ లక్ష్యం గుర్తుకొస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లో ఓ ఇమేజ్‌ను దాని ఎంచుకుని, దానిని స్క్రీన్ ఇమేజ్‌గా సెలక్ట్ చేసుకోండి. స్మార్ట్‌ఫోన్ చూసిన ప్రతిసారీ అది మీ కర్తవ్యాన్ని గుర్తు



చేస్తుంది. ఇంట్లో వస్తువులు, ఫోటో ఫ్రేములు మొదలైనవేదయినా కొత్త ఏడాది లక్ష్యానికి గుర్తుగా ఒకదానిని ఎంచుకోండి. నాలుగు రోజులతర్వాత మీ లక్ష్యాన్ని మరిచిపోయినా అది కనబడుతూ అప్పుడప్పుడూ గుర్తుకుతెస్తుంది.

కొత్తదారులెయ్యాలే...

సాధనతో సాధించలేనిది ఏదీ లేదు. సడలని పట్టుదల ఉంటే చాలు. కాకపోతే మీ వ్యక్తిగత సామర్థ్యం, మీకున్న వనరులే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరగలరో, లేదో నిర్దేశిస్తుంది. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు వెచ్చించాల్సిన సమయం, మీకున్న అనుకూలత గురించి మొదటిగా ఆలోచించాలి. అంత సమయం కేటాయింగలిగినట్లయితే దానికి అవసరమైన వనరులు మీకు ఉన్నాయో? లేదో పరిశీలించుకోవాలి. ఆర్థిక వనరులు, వసతులు, కుటుంబ సహకారం లేకుండా విజయం సాధించడం కష్టం. సాధ్యంకాని లక్ష్యంతో కాలాన్ని వృథా చేసుకోకుండా మీకు తగిన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. మనిషికి అనేక అభిరుచులు, అనేక లక్ష్యాలు ఉంటాయి. మొదటిది సాధ్యం కాకపోతే రెండోదానికి ప్రయత్నించాలి.

వాయిదాలను వాయిదా వేద్దాం...!

సాధారణంగా రేపు మొదలుపెడదాం అన్నారో ఇక మీ టార్గెట్ మొదలుకానట్లే. ఈ రోజు వదిలేద్దాం. రేపటి నుంచి సంగతి చూసేద్దాం అని చాలా మంది అనుకుంటారు. ఈ రోజుకు ఎన్ని గంటలో, రేపటికీ అన్ని గంటలే. కాబట్టి నేటిలాగే రేపూ వాయిదా వేస్తారు. వాయిదా ఆలోచన వచ్చినప్పుడే ఈ రోజు చేయలేని పనిని రేపు ఎలా చేస్తాం..? అని మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. ఈ రోజు వాయిదా వేయడానికి కారణం ఏమిటో ఆలోచించుకోండి. ఈ వాయిదాలే లక్ష్యానికి బారికేడ్‌గా నిలుస్తుంది. దీనిని అధిగమిస్తే దేనినైనా అధిగమిస్తారు.



విజయానికి మెట్లు...

లక్ష్యం పరిమిత కాలంలో చేరుకోవాలని నిర్దేశించుకోవాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకోగానే దానికి అనుగుణమైన కార్యచరణ ఉండాలనుకుంటే కష్టాలుపడతారు. లక్ష్యానికి తగిన ప్రణాళిక ఉండాలి. మన విజయానికి ప్రణాళికే దారి చూపిస్తుంది. ఆ దారి సాఫీగా ఉండాలంటే నిర్దిష్ట కాలపరిమితితో అనేక ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఉదాహరణకు ప్రతి రోజూ ఐదు గంటలపాటు చదవాలని నిర్ణయం తీసుకున్నారనుకోండి. మొదటి రోజే ఐదు గంటలు చదివేందుకు ప్రయత్నిస్తే చదవలేరు. తలనొప్పి, చిరాకు కలుగుతాయి. రెండో రోజు చదువలేక వాయిదా వేస్తారు. ఇలా అనేక వాయిదాలతో చదువు సాఫీగా సాగదు. మొదటి వారం పాటు రోజూ ఒక గంట చదవాలని నిర్ణయించుకోండి. మొదటి దానిని తప్పకుండా పాటించండి. రెండో వారం రెండు గంటలపాటు చదవడం మొదలుపెట్టండి. ఇలా చేస్తే నెల రోజుల్లో మీరు అనుకున్న సమయం చదవగలరు. వ్యాయామం, ఆహారం, ఆరోగ్యం, కుటుంబం, వ్యాపారం, కళలకు సంబంధించిన ఏ విషయంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా, దానికి తగిన ఉప ప్రణాళికలను కూడా రచించుకోవాలి.



దారులు మూసేయొద్దు...

చాలా మంది ఇది చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. అది చేయకూడదని నిర్ణయం తీసుకుంటారు. మన జీవితంలో ఒక విషయానికి, మరో విషయానికి సంబంధం ఉంటుంది. ఆ సంబంధాలను నిలుపుకుంటేనే అన్ని పనులూ సాఫీగా సాగిపోతాయి. ఎక్కువ సేపు చదవాలని కొందరు టీవీలు చుడొద్దు, న్యూస్ పేపర్ చదవొద్దు, స్నేహితులతో బయటికి పోవద్దు, ఆటలాడొద్దని లక్ష్యంతో సంబంధంలేని నిర్ణయాలు తీసుకుంటారు. ఇలా చదువుకు సమయం కేటాయించడానికి వేరే వ్యాపకాలు అడ్డంకి అనే భవాన వల్లే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. పత్రికలు చదవడం, స్నేహితులతో మాట్లాడటం, టీవీ చూడటం వల్ల సామాజిక అవగాహన పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఉల్లాసంగా ఉంటారు. ఈ మానసిక స్థితి చదువుకు అనుకూలమైనది. ఇవేవీ లేకుండా చదువుకోవాలని ప్రయత్నిస్తే రోజంతా మూడీగా ఉంటుంది. చదివింది అర్థం కాదు. అర్థమైనది గుర్తుండదు. సంతోషమే సగం బలం అన్నట్లు లక్ష్యం ఏదయినా ఎప్పుడూ సంతోషంగా ఉండేందుకు ప్రయత్నించండి. లక్ష్యానికి పనికి వచ్చే పనికి ఎక్కువ సమయం కేటాయించండి. ఇతర వ్యాపకాలకు తక్కువ సమయం కేటాయించండి. తప్పక విజయం సాధిస్తారు.

నలుగురితో పంచుకోండి...

ఏడాది కాలంలో ఫలానా సాధించాలని నిర్ణయించుకున్నానని చాలా మంది ఇతరులకు చెప్పరు. కొందరు ఇంట్లో కూడా చెప్పరు. కారణం తెలిస్తే నవ్వుతారని, విఫలమైతే కామెంట్ చేస్తారని భయం. ఇలాంటి విమర్శకులు మీరు దారితప్పకుండా సహాయపడతారు. కాబట్టి తప్పక చెప్పండి. అందరూ విమర్శించరు. అర్థం చేసుకున్న కొందరు మీరు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు సహాయపడవచ్చు. మీరు దారితప్పినప్పుడు వాళ్లు మీ లక్ష్యాన్ని గుర్తుచేస్తారు. తమకు తెలిసిన విషయాలను మీతో పంచుకుంటారు. ఆ ప్రయత్నంలో విజయం సాధించేందుకు సూచనలూ చేస్తారు. వాళ్ల సహాయం మీ విజయానికి సోపానం కావచ్చు.

గెలుపునకు బాసట...

సమష్టి నిర్ణయం గెలుపునకు బాట. నలుగురు బాసటగా నిలిస్తేనే మీరు విజయబాటలో పయనించగలుగుతారు. నిర్ణయం తీసుకునేటప్పుడు మీ కుటుంబ సభ్యులు, మీతో కలిసి ఉండేవాళ్లతో మీ ఆలోచనలు ముందుగా పంచుకోండి. వాళ్ల అభిప్రాయాలను కోరండి. మీ ప్రయత్నం సఫలం కావడానికి రేపు వాళ్లంతా సాయపడతారు. మీకు మీరుగా అన్ని నిర్ణయాలు తీసుకుని రేపు సాయం కోరితే వాళ్లకు అది సాధ్యం కావచ్చు, కాకపోవచ్చు. ముందుగా చర్చిస్తే మనకు సహకరించాల్సిన వాళ్ల ఏ మేరకు సాయపడతారో తెలుస్తుంది. ఒక్కరి నిర్ణయం అందరిపై రుద్దితే వాళ్లే కాదు మీరు కూడా ఇబ్బంది పడతారు. మీతో కలిసి ఉండేవాళ్లతో కలిసే నిర్ణయం తీసుకోండి.








సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

ntnews.com ntvikarabad.com

వైభవంగా ధనుర్మాస పూజలు...



ఆలయంలో గీతా పారాయణం చేస్తున్న పూజారులు



స్వామివారి ప్రసాదాన్ని తీసుకుంటున్న అయ్యప్ప స్వాములు

కొడంగల్, నమస్తే తెలంగాణ : పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస విశిష్ఠ పూజలతో గోవిందనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. సోమవారం నూతన ఏడాదిని పురస్కరించుకుని ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. వైఖానస ఆగమశాస్త్ర పద్ధతిలో ఇక్కడ విశేష పూజలు నిర్వహించడం ఆలయ ప్రత్యేకత కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించుకొంటున్నారు. తిరుమలలో శ్రీవారికి నివేదించే మాదిరిగా ఇక్కడ నిర్వహిస్తుండటంతో కొడంగల్ శ్రీనివాసుడిని భక్తులు దర్శించుకొని తరిస్తున్నారు. స్థానిక భక్తులే కాకుండా హైదరాబాద్, జహీరాబాద్, తాండూర్, వికారాబాద్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పాల్గొని స్వామికి ప్రసాదాలు,నైవేద్యాలు సమర్పించి,దర్శించుకొని తరిస్తున్నారు. ఆలయంలో ఉదయం అర్చకులు తిరుప్పావై పారాయణంతో స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి విశేష పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఉ.ప.వే ధరూరి శ్రీనివాసాచార్యులు ధనుర్మాసంలో గోదాదేవి స్వామివారిని ప్రసన్నం చేసుకునేందుకు చేపట్టే పూజా విధానాన్ని వివరించడంతో ప్రజలు భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. ఈనెల 14న ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని చేయడం జరుగుతుందని, భక్తులు కల్యాణ సేవలో పాల్గొని తరించాలని సూచించారు. గోదాదేవి కల్యాణాన్ని చేసేందుకు ఆసక్తి గల భక్తులు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించి తగిన రుసుమును చెల్లించి తమ గోత్రనామాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. నూతన ఏడాది రోజున ఆలయంలోని శ్రీవారి మూలవిరాట్టు, శ్రీదేవీ, భూదేవీ విగ్రహాలను పూలతో అలంకరించేందుకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి సతీమణి పార్వతమ్మదేశ్‌ముఖ్ వివిధ రంగుల పూలను సమకూర్చినట్లు తెలిపారు. ప్రత్యేకమైన పూల అలంకరణలో శ్రీవారు కన్నులకు చూడముచ్చటగా అగుపించారు. స్వామి సుందర రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం స్వామి పొంగలి ప్రసాదాన్ని భక్తులు తీసుకుని తరించారు.

జోరుగా న్యూ ఇయర్ సంబురాలు...



పాఠశాలలో వేడుకను జరుపుకుంటున్న విద్యార్థులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : నూతన ఏడాది 2018కి స్వాగతం కలికేందుకు గాను మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నూతన ఏడాది వేడుకను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు తోటి విద్యార్థులతో కలిసి వేడుకను చేసున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని నవీన ఆదర్శ ప్లే హైస్కూల్‌లో నూతన ఏడాది వేడుకలను తోటి విద్యార్థులతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసు పంపిణీ చేసి నూతన ఏడాది శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరేశ్‌రాజ్, పాఠశాల కరెస్పాండెంట్ లక్ష్మీ ముదిరాజ్, చైర్మన్ అనిల్‌రాజ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్సై

దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల ప్రజలకు మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ప్రమోద్‌రావు 2018 నూతన ఏడాది శుభాకాంక్షలను సోమావారం ఓ ప్రకటనలో తెలిపారు.మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.అభివృద్ధిలో దౌల్తాబాద్‌ను 2018 ఏడాదిలో నియోజవర్గంలోనే ముందుకు తీసుకేళ్తామని వెల్లడించారు.అలాగే ఈ ఏడాది గతం కంటే అధికంగా నిధులు తీసుకవచ్చి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికై తమవంతు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బొంరాస్‌పేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నూతన ఏడాది సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో ఉన్నతాధికారులకు బోకేలు ఇచ్చి డబ్బులు వృధా చేయడం కంటే సేవా భావంతో ఏదైన మంచి కార్యక్రమాలు చేయాలని చెప్పిన జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, వైద్య సిబ్బంది , టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు యాదగిరి, రామక్రిష్ణ యాదవ్, ధర్మేందర్‌సింగ్ తదితరులు నూతన ఏడాది కేక్‌ను కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.

క్రీడలు స్నేహాన్ని పెంచుతాయి : సీఐ

బొంరాస్‌పేట : ఆటల పోటీలు క్రీడాకారుల మధ్య స్నేహాన్ని పెంచుతాయని కొడంగల్ సీఐ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని బొట్లవానితండా సమీపంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరాశపడకుండా గెలుపు కోసం శ్రమించాలని సూచించారు. వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా పోటీలు జరుపుకోవాలని కోరారు. బ్యాట్ పట్టుకుని పోటీలను ప్రారంభించారు. మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి టాస్ వేశారు. ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బొట్లవానితండా, దోమ మండలం బుద్లాపూర్ తండాల మధ్య ప్రారంభ పోటీ జరిగింది. పోటీలలో 30 జట్లు పాల్గొంటున్నాయని, విజేత జట్టుకు రూ.12,222లు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.6666లు బహుమతిగా అందజేస్తామని పోటీల నిర్వహకులు విజయ్, అర్జున్, రాజు, బాలు, ప్రేమ్ తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట్ల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ రామక్రిష్ణయాదవ్, టీఆర్‌ఎస్ నాయకుడు నారాయణరెడ్డి, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కొడంగల్ ఎస్సైలు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సతీశ్,గ్రామస్తులు,ఆటగాళ్లు,తదితరులు పాల్గొన్నారు.



టాస్ వేస్తున్న టీఆర్‌ఎస్
మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి,సీఐ శంకర్

రేపు మండల బీజేపీ కార్యవర్గ సమావేశాలు

బొంరాస్‌పేట : మండల బీజేపీ కార్యవర్గ సమావేశాలు మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో జరుగుతాయని మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్య నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సమావేశాలకు మండల కార్యవర్గ సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు తప్పక హాజరు కావాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

అంగన్‌వాడీ టీచర్,హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బొంరాస్‌పేట : మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ జయరాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లింగన్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉందని, జానకంపల్లి, సాలిండాపూర్, బోజన్నగడ్డతండాలలో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : గౌడ సంఘం ఆధ్వర్యంలో 2018ఏడాది క్యాలెండర్‌ను స్థానిక గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలోని సన్‌సిటీ కాలనీలోని గౌడ సంఘం భవనంలో గౌడ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేసి క్యాలెండర్ ఆవిష్కరించి వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో చేయూతను అందిస్తుందని, గీత వృత్తిని కాపాడే విధంగా ఉచితంగా ఈత మొక్కలను పంపిణీ చేసి వాటి పెంపకానికి తోడ్పాటును అందిస్తుందన్నారు. దాంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గీత కార్మికులకు ఆసరా పథకం అమలుతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరిచి అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం



సహపంక్తి భోజనం చేస్తున్న గ్రామ ప్రజలు

దౌల్తాబాద్ : మండలంలోని దేవర్‌ఫస్లవాద్ గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కూర వెంకటయ్య అధ్వర్యంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గ్రామంలోని ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ కులాలకు చెందిన ప్రజలందరికీ గ్రామంలో నూతన ఏడాది సందర్భంగా భోజనం ఏర్పాటు చేశారు.అనంతరం వారు మట్లాడుతూ.. దళితులు, అట్టడుగు, బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారందరు కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.చాలా గ్రామాల్లో అంటరాని తనం ఇంకా కొనసాగుతుందని అంటరాని తనం రూపుమాపాలని సూచించారు.అలాగే గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసి కుల నిర్మూలన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా నాయకులు సతీశ్‌ముదిరాజ్, నాయకులు నర్సింహులు,మహిపాల్, సుమిత్రమ్మ, లక్ష్మి, కన్కప్ప, రాములు, రవీందర్ నాయక్, వెంకటయ్య, బీమప్ప తదితరులు పాల్గొన్నారు.



అడవి జంతువుల బారి నుంచి పంటలను కాపాడుకోవడానికి చేను చుట్టూ చీరలను కట్టిన రైతులు

వ్యవసాయం ఇక పండుగే

జనవరి 1 నుంచి సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా ▸ మాట నిలబెట్టుకున్న సీఎం ▸ రైతులు, ప్రజల హర్షం



దోమ : తెలంగాణ ఏర్పడితే విద్యుత్ కష్టాలు తప్పవని ఉద్యమ సమయంలో ఆంధ్ర పాలకులు చేసిన తప్పుడు ప్రకటన తప్పని సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే నిరూపించారు. గృహ అవసరాలకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయించి ప్రశంసలు అందుకున్నారు. అలాగే గత సంవత్సరం ఏప్రిల్‌లో వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్‌ను సరఫరా చేసిన రోజే వచ్చే సంవత్సరం సాగుకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తామని సీఎం ప్రకటించారు. చెప్పిన విధంగానే 2018 జనవరి 1వ తేదీ నుంచి దోమ మండలంలోని 4 సబ్‌స్టేషన్ల పరిధిలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం అయింది. గతంలో ఫీడర్ల వారిగా 6 గంటల విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్న ట్రాన్స్‌కో సిబ్బంది ప్రస్తుతం ఒకే సారి 24 గంటల విద్యుత్ సరఫరా చేసే స్థాయికి ప్రభుత్వం కృషి చేసిందని, అన్ని ఉప విద్యుత్ కేంద్రాల్లో సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను నెల కొల్పి కొత్త స్తంభాలు, విద్యుత్ వైర్లు మార్చడం వంటి పనులు చేపట్టినందున 24 గంటల విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ సిబ్బంది అంటున్నారు. కాగా నిరంతర విద్యుత్ సరఫరాపై రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాం..

-వెంకటయ్య, రైతు లింగన్‌పల్లి

గత ప్రభుత్వాల హయాంలో ఆరుగంటల విద్యుత్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత సంవత్సరం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేశారు. నిన్నటి నుంచి 24 గంటల విద్యుత్ వ్యవసాయానికి సరఫరా కావడంతో నిరంతరంగా బోరుబావులు నీటిని తోడుతున్నాయి. అయితే భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున అవసరానికి తగ్గట్టుగా మోటార్లను నడుపుకోవాలి.

అధికారుల ఆదేశాల మేరకే సరఫరా...

-ట్రాన్స్‌కో ఏఈ సంతోష్

మండల పరిధిలోని 4 ఫీడర్ల కింద అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో రైతులకు జనవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. అనుమతి లేని వ్యవసాయ కనెక్షన్లను తొలగిస్తాం. నిరంతర విద్యుత్ సరఫరాపై అధికారుల ఆదేశాలు ఉన్నంత వరకు సరఫరా చేస్తాం.

24 గంటల విద్యుత్ చరిత్రాత్మకం

పరిగి, నమస్తే తెలంగాణ : వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు కరెంటు సరఫరా చారిత్రకమైందని పరిగి మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జనవరి ఒకటవ తేదీ నుంచి 24 గంటలు కరెంటు సరఫరాను ప్రారంభించడం ద్వారా సీఎం కేసీఆర్ రైతుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. గత పాలకుల హయాంలో ఇచ్చే 6 గంటలు కూడా సరిగ్గా ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి సబ్‌స్టేషన్ల ముందు రైతులు ఆందోళనలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు సరఫరా దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్నదన్నారు.

ముదిరాజ్‌లను చైతన్యం చేయాలి

-సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నియామక పత్రాన్ని అందుకుంటున్న ఆంజనేయులు

కులకచర్ల : ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో అభివృద్ధికి నోచుకోలేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారం కావాలంటే ముదిరాజులలో చైతన్యం రావాలన్నారు. దీనికోసం గ్రామ గ్రామాన సంఘాలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెల్లాపూర్ గ్రామ సర్పంచ్ పర్వతపురం ఆంజనేయులును నియమించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ ముకుందనాగేశ్వర్, ముదిరాజ్ సంఘం నాయకులు కాటన్‌పల్లి అంజిలయ్య, బాల్‌రాజ్, మొగులయ్య, రాజు, కర్ణయ్య, రవి, మాసయ్య, రామకృష్ణ, అడవి వెంకటాపూర్, చెల్లాపూర్ సర్పంచులు రవీందర్, ఆంజనేయులు, కులకచర్ల ఎంపీటీసీ అంజిలయ్య, మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కులకచర్ల : చౌడాపూర్, వీరాపూర్ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కాటన్‌పల్లి అంజిలయ్య, ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వేడుకలతో 2018కు స్వాగతం



దోమ : మైలారం బాలాజీ ఆలయంలో భక్తుల రద్దీ

పరిగి, నమస్తే తెలంగాణ, దోమ, కులకచర్ల : 2017కు వీడుకోలు పలుకుతూ 2018 కొత్త సంవత్సరాన్ని యువత జోష్‌తో స్వాగతం పలికింది. పరిగి, కులకచర్ల, దోమ తదితర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం నుంచే గ్రామాల్లో యువకులు, చిన్నారులు కేకులు కట్ చేస్తూ ఆటపాటలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని మైలారంలోని బాలాజీ టెంపుల్‌కు ప్రజలు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లో దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి.

36 దేవాలయాలకు రూ.2 కోట్లు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి నియోజకవర్గంలోని 36 దేవాలయాలకు 2 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పరిగిలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ ఇప్పాయిపల్లి శివాలయం, బొంరెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయం, ముజాహిద్‌పూర్ ఆంజనేయస్వామి ఆలయం, దోమ ఎల్లమ్మ ఆలయం, అంతారం ఆంజనేయస్వామి ఆలయం, దోమ సీతారామాలయం, హనుమాన్ దేవాలయం, కామునిపల్లి ఆంజనేయస్వామి ఆలయం, తిమ్మాపూర్ హనుమాన్ ఆలయం, కంకల్ శివాలయం, పుడుగుర్తి సరోజినమ్మ ఆలయం, దోమ కట్టమైసమ్మ దేవాలయం, బొంపల్లి హనుమాన్ ఆలయం, దోమ పాండురంగ విఠలేశ్వర ఆంజనేయస్వామి ఆలయం, పాంబండ రామలింగేశ్వరాలయం, చౌడాపూర్ శివాలయం, కులకచర్ల పోచమ్మ దేవాలయం, కుస్సంగ్రం హనుమాన్ ఆలయం, మల్లికార్జునస్వామి ఆలయం, ఇర్వాగుతండ హనుమాన్ ఆలయం, శివాలయం, సాయిబాబా ఆలయం, మేడికొండ హనుమాన్ ఆలయం, మిర్జాపూర్ హనుమాన్ ఆలయం, మేడిపల్లికలాన్ హనుమాన్ ఆలయం, మంచన్‌పల్లి హనుమాన్ దేవాలయం, కుస్సంగ్రం గోరిగడ్డతాండ హనుమాన్ ఆలయం, చన్గోముల్ గండ్ల మైసమ్మ ఆలయం, బడెంపల్లి ఆంజనేయస్వామి ఆలయం, రాంనగర్ కాళికామాత ఆలయం, పరిగి పోచమ్మ దేవాలయం, నస్కల్ వీరాంజనేయ స్వామి ఆలయం, సయ్యద్‌పల్లి వీరాంజనేయ స్వామి ఆలయాలకు 2కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.నారాయణరెడ్డి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు వెంకటేష్, బావుజీ, వెంకట్‌రెడ్డి, సురేందర్, సత్తార్, అంజిలయ్య, పులిందర్‌రెడ్డి, బాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

చన్గోముల్ వాగుపై వంతెన నిర్మాణం షురూ



కొనసాగుతున్న వంతెన నిర్మాణం పనులు

పూడూరు : మండల పరిధిలోని చన్గోముల్ గ్రామం సమీపంలోని వాగుపై వంతెన నిర్మాణం పనులు ప్రారంభించారు. హైదరాబాద్ రోడ్డు అయిన అంగడి చిట్టంపల్లి స్టేజీ నుంచి రంగారెడ్డి జిల్లా లాల్‌పహడ్ చౌరస్తా వరకు ఈ ప్రాంతం నుంచే వెళ్తారు. వర్షాకాలంలో భారీవర్షాలు కురుస్తే వంతెన లేక కల్వర్టుపై వర్షపునీరు పొర్లుతాయి. దీంతో రోడ్డు మార్గం నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం కంకల్ వద్ద ఈసీ వాగుపై చన్గోముల్ వద్ద ఉన్న వాగుపై వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించింది. వంతెన నిర్మాణం పనులు పూర్తి కావస్తుండడంతో అధికారులు చన్గోముల్ సమీపంలోని వాగుపై వంతెన నిర్మాణపు పనులను ప్రారంభించారు. వంతెన నిర్మాణం పూర్తి అయితే వర్షాకాలం ప్రయాణికులకు ఇబ్బందులు తప్పుతాయి. అలాగే ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి అంగడి చిట్టంపల్లి స్టేజీ నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

'సహాయం చేయడం అలవర్చుకోవాలి'



ఫౌండేషన్‌కు వంట సరుకులు అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ రాములు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

పరిగి, నమస్తే తెలంగాణ : ఇతరులకు సహాయం చేయడం చిన్నప్పటి నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని పరిగిలోని కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ రాములు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డిలు సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్కూల్ ఆధ్వర్యంలో చారిటీ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని తమకు తోచిన విధంగా సహాయపడడం గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ సందర్భంగా సేకరించిన బియ్యం, పప్పుదినుసులు, చింతపండు, నూనె, సబ్బులు, పేస్ట్‌లు, ఇతర వస్తువులతోపాటు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సహాయం అందిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు వస్తువులు ఆరాధన ఫౌండేషన్ డైరెక్టర్ మాధవరావుకు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వేమనరెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు



జెడ్పీచైర్‌పర్సన్ సునీతారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏబీబీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్

కులకచర్ల : నూతన సంవత్సరం సందర్భంగా అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం అంతా మంచి జరుగాలని ఆకాంక్షించారు. గిరిజన తండాల అభివృద్ధికి నిధులు కేటాయించి తండాల్లో సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరారు. గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసేవిధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్
మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

షాబాద్ : రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని షాబాద్ ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, జడ్పీటీసీ జడల లక్ష్మి అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా గొల్ల, కుర్మల అభివృద్ధికి పెద్దఫీట వేయడం జరుగుతుందన్నారు. గత పాలకులు 60 ఏళ్ల కాలంలో చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ మూడున్నర ఏళ్ల కాలంలో చేసి చూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తెలంగాణలో ఇంకా 20 ఏళ్ల దాకా టీఆర్ఎస్ అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. బంగారు తెలంగాణ పునర్‌నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రవికుమార్, రాజేందర్‌గౌడ్, వెంకటయ్య, కృష్ణ తదితరులున్నారు.

భక్తి శ్రద్ధలతో బుగ్గ రామలింగేశ్వరస్వామికి పూజలు


శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు


దర్శనం కోసం ఆలయం ఎదుట బారులు తీరిన భక్తులు

వికారాబాద్ రూరల్ : వికారాబాద్ పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరాలయంలో సోమవారం కొత్త ఏడాదిని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భక్తులు ఆలయ ఆవరణంలో ఉన్న పుష్కరిణి వద్దకు వెళ్లి పుణ్యస్థానాలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణంలో ఉన్న ద్వజ స్థంభం వద్ద నంది విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆలయం భక్తులతో కిటకిటాలడింది. ఆలయం సమీపంలో ఎక్కడ చూసినా భక్తులు పెద్ద సంఖ్యలో కనిపించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు స్వామి వారి సన్నిదిలో సేదతీరారు.కొత్త ఏడాది రోజు స్వామివారి సన్నిదిలో మొక్కులు తీర్చుకుంటే ఎడాది కాలం పాటు సంతోషంగా, సుఖశాంతులతో ఉంటారని భక్తుల నమ్మకం.

ప్రజల ముంగిట్లోకి పోలీస్ సేవలు


కేక్‌కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్, కలెక్టరేట్ : శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు చేరువై మెరుగైన సేవలు అందించాలని జిల్లాలోని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అన్నపూర్ణ సూచించారు. సోమవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంగ్ల నూతన ఏడాది సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు కార్యాలయం సిబ్బందితో కలిసి ఎస్పీ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా నందు శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రశాంతమైన జిల్లాగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ప్రజలకు చేరువైనప్పుడే మెరుగైన సేవలు అందించేందుకు వీలు పడుతుందని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌లో అధికారులు ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. జిల్లా ఎస్పీ అన్నపూర్ణ జిల్లాలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆనందంగా సుఖసంతోషాలతో, ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీలు నర్సింహులు, రవికుమార్, డీఎస్పీలు రామచంద్రుడు, శిరీష, శ్రీనివాస్, సీఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పరిగి, నమస్తే తెలంగాణ : నూతన ఏడాది సందర్భంగా సీఎం కేసీఆర్‌ను ఎంపీ గుత్తాసుఖేందర్‌రెడ్డి,ఎమ్మెల్యేలుభాస్కర్‌రావు,రవీందర్‌నాయక్‌లతో పాటు నార్మాక్స్ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, నార్ముల్ డైరీ కార్మికుల నాయకుడు వెంకట్‌రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో సత్తయ్య,కోటాలగూడ సర్పంచ్ రాఘవన్ నాయక్


వికారాబాద్, కలెక్టరేట్ : టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు ఎన్.శుభప్రద్‌పటేల్ సోమవారం సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగిల్ ఫేజ్ మోటారుతో మంచి నీరు వృథా


వృథాగా పోతున్న మంచి నీరు

బొంరాస్‌పేట : గ్రామాలలో మంచినీరు వృథాగా పోతున్నా సర్పంచ్‌లు, అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ప్రజలకు నీటి కష్టాలు తీర్చడానికి మండలంలోని వివిధ గ్రామాలు, గిరిజన తండాలలో బోర్లు వేసి వాటికి సింగిల్ ఫేజ్ మోటార్లు బిగించారు. దీని వల్ల విద్యుత్ సరఫరా ఉంటే చాలు బోర్లు నిరంతరాయంగా నడుస్తూ మంచినీరంతా వృథా అవుతుంది. ప్రజలు నీటిని పట్టుకున్న తరువాత బోరును బంద్ చేద్దామన్న ఆలోచన ఎవ్వరికీ ఉండడం లేదు. చాలా గ్రామాలలో నల్లాలకు ట్యాప్‌లు లేవు. దీనివల్ల ట్యాంకు నుండి నీటిని విడుదల చేసిన తరువాత అవి ఖాళీ అయ్యేదాకా నల్లాల నుండి వృథాగా పోతున్నాయి. సర్పంచ్‌లు, సింగిల్ ఫేజ్ మోటార్ల ద్వారా నీరంతా ఇలా వృథాగా పోతే భవిష్యత్‌లో భూగర్భ జలాలు తగ్గి నీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం గ్రామాలలో నీరు,పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేసినా అవి నామమాత్రంగానే ఉన్నాయి. సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు ఇప్పటికైనా స్పందించి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాలుష్యంతో సతమతం

దత్తత గ్రామాలపై దయ చూపని కంపెనీలు

నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపుతున్నవైనం



తాండూరు రూరల్ : కంపెనీల లాభాలే తప్పా.. ప్రజల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. వేల ఎకరాలు రైతులు కంపెనీలకు ధారాదత్తం చేశారు. భూ నిర్వాసితులు, నిరుద్యోగులకు కంపె ఉద్యోగాలివ్వడంలో మొండి చెయ్యి చూపుతున్న వైనం. తాండూరు మండలంలో భారీ సిమెంట్ పరిశ్రమలు వెలిశాయి. కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ), పెన్నా సిమెంట్ కంపెనీ, ది ఇండియా సిమెంట్స్ వంటి భారీ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. కరణ్‌కోటలో 33 ఏండ్ల కిందట సీసీఐని స్థాపించారు. అదే విధంగా మల్కాపూర్ పరిధిలో ది ఇండియా సిమెంట్స్ రెండు భారీ సిమెంట్ కంపెనీలు నిర్మించారు. అలాగే బెల్కటూర్ పరిధిలో పెన్నా సిమెంట్ కంపెనీ కూడా ఏర్పాటైంది. సీసీఐ కంపెనీలో కరణ్ కోట, ఓగిపూర్ గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాలు రైతులు ఇచ్చారు. అదేవిధంగా ది ఇండియా సిమెంట్స్ కంపెనీలో సంగం కలాన్, మల్కాపూర్, గుంతబాసుపల్లి, మిట్టబాసుపల్లి పరిధిలో 2 వేల ఎకరాలు ఇచ్చారు. పెన్నా సిమెంట్ కంపెనీలో బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘణాపూర్, కరణ్‌కోట, ఓగిపూర్‌లకు చెందిన రైతులు 800 ఎకరాలకు పైగా కంపెనీకి విక్రయించారు.

ఆ భూముల్లో కోట్లాది విలువైన నాపరాతి నిక్షేపాలున్నాయి. ఈ నాలుగు కంపెనీలకు 4 వేల ఎకరాలకు పైగా భూములను రైతులు కోల్పోయారు. మండలంలోని కరణ్‌కోట, ఓగిపూర్, సంగంకలాన్, మల్కాపూర్, గుంతబాసుపల్లి, మిట్టబాసుపల్లి, కోటబాసుపల్లి, చంద్రవంచ, చిట్టిఘణాపూర్, బెల్కటూర్ గ్రామాల రైతులు తమ భూములను ఇచ్చారు. మండలంలో 25 పంచాయతీలు ఉండగా 10 గ్రామాలకు చెందిన రైతుల భూములు ఈ కంపెనీల్లో కోల్పోయారు. సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగ విరమణ స్థానాల్లో ఖాళీలను భర్తీ చేయడంలేదనే ఆరోపణలున్నాయి. స్థానికులకు అవకాశం కల్పించాంటే యాజమాన్యం ఢిల్లీలో ఉందని, ఏమైనా సమస్య ఉంటే అక్కడే చెప్పుకోవాలని యాజమాన్యం చేతులెత్తివేస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. నామమాత్రంగా ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు పత్రిక ప్రకటనలు ఇస్తారు. మళ్లీ వాయిదా వేస్తూ వస్తున్నారని ఈ ప్రాంత నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీఐ, మెకానికల్, ప్యాకింగ్ ప్లాంట్‌తోపాటు ఇతర రంగాల్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నా, స్థానికులకు అవకాశం ఇవ్వడం లేదని నిరుద్యోగులు అంటున్నారు. ఇదిలావుంటే పెన్నా, ది ఇండియా సిమెంట్స్‌లో కూడా స్థానికులకు అవకాశమివ్వాలంటూ మల్కాపూర్, గుంతబాసుపల్లి, మిట్టబాసుపల్లి, ఓగిపూర్ యువకులు పలు సార్లు కంపెనీల ఎదుట ధర్నాలు కూడా చేశారు. ఐటీఐ తోపాటు ఇతర టెక్నికల్ కోర్సులో పూర్తి చేసిన చాలా మంది నిరుద్యోగులున్నారు. వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం శోచనీయం.

ఖనిజాలు, నీటిని వాడుకుంటున్న కంపెనీలు

తాండూరు ప్రాంతంలోని కాగ్నా వాగు నుంచి నీటిని వాడుకుంటున్నాయి. అదేవిధంగా వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న నాపరాయి నిక్షేపాలు కంపెనీల్లోకి వెళ్లిపోయాయి. కానీ ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు దక్కడం లేదు. అరకొర మాత్రమే కొంత మందిని పనుల్లోకి తీసుకుంటున్నారు. దత్తత గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కూడా అరకకొరగా చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. మండలంలోని చిట్టిఘణాపూర్ మీదుగా గొట్టాల ద్వారా కంపెనీలు నీటిని వాడుకుంటున్నాయి. ఈ గ్రామ అభివృద్ధికి ఈ కంపెనీలు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

దత్తత గ్రామాల్లో అరకొర పనులు

కంపెనీలు దత్తత తీసుకున్న గ్రామాల్లో కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాల్సి ఉంది. అరకొరగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నాయి. కర్నాటక సరిహద్దులోని సంగంకలాన్, మల్కాపూర్, కరణ్‌కోట అభివృద్ధిలో కంపెనీల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంది. కనీస వసతులైన మంచినీటి వసతి, అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీలపై ఉంది. ది ఇండియాసిమెంట్ కంపెనీ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు, కుట్టు మిషన్ల పంపిణీ, అరకొర సీసీ రోడ్లు, జాతర సందర్భంగా భోజనాలు ఏర్పాటు వంటిపనులు చేస్తున్నాయి. పూర్తి స్థాయిలో అభివృద్దిలో భాగస్వాములు కావాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

పన్ను వసూళ్లు తక్కువే..

కంపెనీల నుంచి పన్ను వసూళ్లు తక్కువగానే ఉన్నాయి. డిమాండ్‌కు తగ్గట్లుగా కట్టడంలేదనే ఆరోపణలున్నాయి. తాండూరులోని వెలసిన పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయి కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్నాయి. ఢిల్లీ తర్వాత తాండూరు కాలుష్యంలో రెండోస్థానంలో ఉందంటే పరిస్థితి ఎంత విషమంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వాయు కాలుష్యంతో శ్వాస కోశ , టీబీ, కాన్సర్, చర్మ ఇతర వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ అధికారులు చొరవ తీసుకోవాలని తాండూరు మండలప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రేపు జిల్లాస్థాయి యువజనోత్సవాల సాంస్కృతిక పోటీలు

వికారాబాద్ , కలెక్టరేట్ : రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు వికారాబాద్ అంబేద్కర్ భవన్‌లో 3 న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి హన్మంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 15- 29 ఏండ్ల మధ్య వయసు ఉన్న యువతీ, యువకులు రెండు పాస్ ఫొటోలు, పుట్టిన తేదీకి ధృవపత్రంతో పోటీల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. పోటీలు జానపద నృత్యాలు, జానపద గీతాలు, వన్‌యాక్ట్ ప్లే నాటిక ఇంగ్లిష్ లేదా హిందీల్లో నిర్వహిస్తున్నామన్నారు. వక్తృత్వ పోటీల్లో హిందీ, ఇంగ్లిష్‌లలో ఉంటుందని తెలిపారు. సంప్రదాయ గాత్రం హిందుస్థాని, కర్ణాటక, సంప్రదాయ నృత్యం భరత నాట్యం, కూచిపూడి, మణిపూరి, ఒడిస్సి, కథక్, క్లాసికల్ ఇన్స్టుమెంట్స్ పిల్లనగోవి, వీణ, సితార, మృదంగం, తబల, హార్మోనియం లైట్, గిటార్ తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు , జిల్లా యువజన , క్రీడల శాఖ కార్యాలయంలో సంప్రదించి నమోదు చేసుకోవాలని, లేదా 9849909071లో సంప్రదించాలన్నారు.

కాగ్నా నదికి హారతి



హారతిలో పాల్గొన్న నేతలు

తాండూరు టౌన్ : పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం రాత్రి శివపారాయణ సమితి ఆధ్వర్యంలో తాండూరు కాగ్నానదికి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛరణలతో కాగ్నానదికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హారతి సమర్పించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు, కోశాధికారి పూజారి పాండు, కార్యక్రమ రూపకర్త జొన్నల బస్వరాజ్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడరు లింగదల్లి రవికుమార్, శివపారాయణ సమితి అధ్యక్షుడు డాక్టర్ సి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అనాథల నడుమ పోలీసుల కొత్త సంవత్సర వేడుకలు



తాండూరు టౌన్: జిల్లా దవాఖానలో కేక్ కట్ చేస్తున్న పోలీసులు



తాండూరు టౌన్: శిశుగృహ చిన్నరులతో పోలీస్ అధికారులు, సిబ్బంది

తాండూరు టౌన్ : జిల్లా ఎస్పీ అన్నపూర్ణ ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తాండూరు జిల్లా దవాఖానలో, శిశు గృహలో పోలీసులు కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి రోగులకు, చిన్నారులకు పంచిపెట్టారు. అనాథలకు తామున్నామని చాటుతూ పోలీసులు బట్టలు, స్వీట్లు పంచిపెట్టడంతో ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ రామచంద్రుడు, సీఐ సైదారెడ్డి, ప్రతాప్‌లింగం, ఎస్సై సురేందర్‌రెడ్డి, వెంకటేశ్, రేణుకారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సీఎం రైతుల పక్షపాతి

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ సరఫరాపై అన్నదాతల హర్షం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై జిల్లావ్యాప్తంగా ప్రశంసల జల్లు

సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకాలు



బంట్వారం : సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మండల నాయకులు



మర్పల్లి : సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు

వికారాబాద్ టౌన్ : సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని వికారాబాద్ జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్ పేర్కొన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాను సోమవారం ప్రభుత్వం ప్రారంభించగా వికారాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్ మాట్లాడుతూ రైతుల మేలు కోరి ఇచ్చిన మాట ప్రకారం 24గంటల విద్యుత్‌ను తెలంగాణ ప్రభుత్వం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతేరాజు అన్న పదానికి నిదర్శనం సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చూసి ప్రతిపక్షపార్టీల నాయకులు ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ఎవరూ నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కౌన్సిలర్ రాజమల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ద్యాచారం నర్సింహులు, నాయకులు గోపాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సరఫరాలో దేశానికే ఆదర్శం

-పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి

బంట్వారం : రైతులకు 24 గంటల కరెంటు సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పీఏసీఎస్ చైర్మన్ కె. లక్ష్మారెడ్డి కొనియాడారు. నూతన సంవత్సర కానుకగా రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోమవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు 24 గంటలు రైతులకు కరెంటు సరఫరా చేయలేదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంది వెంకటయ్య, స్థానిక ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, రైతు సమన్వయ కమిటి మండల అద్యక్షుడు మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకుడు పి. వెంకటేశం, మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ యాదవ్, మండల నాయకులు చిరంజీవి, ఖాజాపాషా, బల్వంత్ రెడ్డి, సుదర్శన్, రహిమోద్దీన్, బాలరాజ్, షబ్బీర్, మానయ్య పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- రైతు సమన్వయ మండల కో- కన్వీనర్ రామేశ్వర్

మర్పల్లి : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని మర్పల్లి మండల రైతు సమన్వయ కో – కన్వీనర్ రామేశ్వర్ వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సీఎం కేసీఆర్ అమలు చేస్తుండడంతో మండలంలోని టీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు సమన్వయ కో –కన్వీనర్ రామేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెందాలనే ముఖ్యోద్దేంతో రోజంతా ఉచిత విద్యుత్ అందించడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమిత్రమ్మ, జడ్పీటీసీ శోభారాణి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేశ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, అశోక్, మచ్చేందర్, ధరమ్‌సింగ్, రవి, ఆగమయ్య, రవీంద్రరెడ్డి, ఖాజా షరీఫ్ పాల్గొన్నారు.

నిరంతర సరఫరా హర్షణీయం

ధారూరు : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని, వారి శ్రేయస్సు కోరి వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అందించడం చాలా సంతోషమని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి కొనియాడారు. మండల టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధారూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను సీఎం నూతన సంవత్సరం మొదటి రోజు నుంచే అమలు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, పార్టీ ధారూరు పట్టణ అధ్యక్షుడు గోవింద్‌రాజ్‌గౌడ్, మండ ల రైతు సంఘం కన్వీనర్ పి.రాంరెడ్డి, రైతు అధ్యక్షుడు సీతగారి లక్ష్మయ్య, కో–ఆప్షన్ సభ్యుడు హఫీజ్, మండ ల పార్టీ ఉపాధ్యక్షుడు జి.రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, సర్పంచులు గోపాల్, స్వరూప, లక్ష్మీ అంజయ్య, ఉప సర్పంచ్ ఇబ్రహీం, మండల టీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరికి పోటెత్తిన భక్తులు

వికారాబాద్ టౌన్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం అనంతగిరికి భక్తులు, పర్యాటకులు పోటెత్తారు. ఉదయం 10 గంటల నుంచి భక్తులు తరలివచ్చారు. ముందుగా కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతపద్మనాభస్వామిని దర్శించుకున్నారు. మహిళలు ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. కొత్త సంవత్సరం ప్రారంభం కావడంతో వికారాబాద్ జిల్లా ప్రజలే కాకుండా హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, మేడ్చ ల్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి అనంతగిరి ఆలయంతో పాటు అడవి అందాలను తిలకిస్తూ ఆనందంగా గడిపారు. సుమారు 10వేల మంది పర్యాటకులు రావడం గమనార్హం. సరదాగా గడిపి కుటుంబ సమేతంగా వనభోజనాలు చేసి సాయంత్రం తమ గమ్యస్థానాలకు పయనమయ్యారు.



ఆలయంలోకి భారీగా తరలివెళ్తున్న భక్తులు



దర్శనానికి బారులు తీరిన భక్తులు



వ్యూ పాయింట్ వద్ద సెల్ఫీ దిగుతూ..



ప్రాజెక్టులో బోటింగ్ చేస్తున్న పర్యాటకులు

కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద పర్యాటక సందడి

ధారూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద పర్యాటకులు సందడిచేశారు. హైదరాబాద్‌లో పాటు వివిధ ప్రాంతా ల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. పర్యాటకులు ప్రాజెక్టులో బోటింగ్ , ఈత సరదాలు చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఆయా రంగాలకు చెందిన ఉద్యోగులు, వ్యాపారస్తులు కుటుంబీకులతో సందర్శించి ఆహ్లాదంగా గడిపారు. పరిసరాల్లో తమకు ఇష్టమైన వంటలను వండుకుని వన భోజనాలను ఆరగించారు. టూరిస్టు బస్సులతో పాటు వ్యక్తిగత వాహనాల్లో దాదాపు వేలాది మంది పర్యాటకులు వచ్చి ప్రాజెక్టును సందర్శించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశామని జేకేఎంఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ధారూరు పోలీసుల సూచన మేరకు మహిళలకు సౌకర్యార్థంగా జేకేఎంఆర్ ఫౌండేషన్ ప్రత్యేకంగా ట్రాక్టర్‌తో తయారు చేయించిన మొబైల్ టాయ్‌లెట్, బాత్‌రూంను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు పరిసరాల్లో మద్యం నిషేధించామని, ఎవరైనా తాగుతూ పట్టుబడితే కఠినచర్యలు తీసుకుంటామని వికారాబాద్ రూరల్, ధారూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ హెచ్చరించారు.



ప్రాజెక్టు వద్ద సందడిగా పర్యాటకులు



ఫొటో దిగుతూ...



భారీగా వచ్చిన వాహనాలు